## గుప్త నిధుల కోసం తవ్వకాలు

జైపూర్, ఏప్రిల్ 25: మండలంలోని ప్రసిద్ధి చెందిన వేలాల గట్టు మల్లన్న దొనలో రెండ్రోజుల క్రితం గుప్త నిధుల కోసం తవ్వకాలు చేపట్టిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గుట్టపై గల దొనలో శివలింగాన్ని వదిలిపెట్టి పక్కన తవ్వకాలు చేపట్టారని స్థానికులు పేర్కొన్నారు. యేటా శివరాత్రి మినహా గట్టు మల్లన్న దొనవైపు భక్తులు అరుదుగా వెళ్తుంటారు. అదును చూసిన దుండగులు తవ్వకాలు చేపట్టినట్లు తెలుస్తున్నది. ఈ విషయంపై ఎస్ఐ శ్రీధర్‌ను వివరణ కోరగా ఆలయకమిటీ సభ్యుల ద్వారా ఫిర్యాదు అందిందని తెలిపారు. విచారణ చేపట్టి తవ్వకాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్ఐ పేర్కొన్నారు.

## పేద యువతి వివాహానికి ఆర్థిక సాయం

దండేపల్లి, ఏప్రిల్ 25 : దండేపల్లి మండలంలోని తాళ్లపేటకు చెందిన నిరుపేద యువతి అర్షియాబాను వివాహానికి ఎంపీటీసీ కంది హేమలత–సతీశ్ రూ.8వేల ఆర్థిక సహాయాన్ని గురువారం తండ్రి యూసుఫ్‌కు అందించి ఔదార్యం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు అడాయి కాంతారావు, నాయకులు కొంపల నర్సయ్య, సాధిక్, సల్లు, సందాని, సోహైల్, లచ్చన్న, నజీర్, దేవయ్య, భక్తవార్ ఖాన్, యూసుఫ్ ఖాన్, జాఫర్ ఖాన్, గోవింద్, తదితరులు ఉన్నారు.

## జేఈఈ మెయిన్స్‌కు 9 మంది విద్యార్థుల ఎంపిక

బెల్లంపల్లిరూరల్, ఏప్రిల్ 25: బెల్లంపల్లి సీవోఈ నుంచి జేఈఈ మెయిన్స్‌కు 9 మంది విద్యార్థులు ఎంపికై అడ్వాన్స్డ్‌కు అర్హత సాధించినట్లు ప్రిన్సిపాల్ ఐనాల సైదులు తెలిపారు. వీరిలో దుర్గం చరణ్‌తేజ్ (85.04) శాతంతో జాతీయస్థాయిలో 11733 కేటగిరీ ర్యాంకు సాధించి కళాశాల టాపర్‌గా నిలువగా, ఆడె నవనీత్ 16301 ర్యాంకుతో ద్వితీయ స్థానం సాధించినట్లు తెలిపారు. తీగల అశ్రిత్ (83.64), దుర్గం అకిరానందన్ (75.50), రాంటెంకి శివ (73.27), వెల్తూరి అఖిల్ (72.87), బత్తుల మధు (69.76), ఎగిరాల సాయిచరణ్ (65.39) శాతం మార్కులు సాధించినట్లు తెలిపారు. ఈ విద్యార్థులను ఆర్సీవో కే .స్వరూపారాణి అభినందించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★సాయిచంద్ర మోటార్స్ హీరో షోరూం నిర్మల్‌లో పనిచేయుటకు సేల్స్& సర్వీస్ సూపర్‌వైజర్స్ కావలెను. కనీసం 1 సం|| అనుభవం కలిగి సిస్టమ్ నాలెడ్జ్ ఉండాలి. సంప్ర|| సెల్: 6309840030, 6281639325
NTZ-324854

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

# దోమల నివారణతోనే మలేరియా దూరం

- మంచిర్యాల డీఎంహెచ్‌వో సుబ్బారాయుడు
- మలేరియా దినోత్సవంలో భాగంగా పలుచోట్ల అవగాహన ర్యాలీలు

నస్పూర్ : పీహెచ్‌సీలో ప్రతిజ్ఞ చేస్తున్న డీఎంహెచ్‌వో సుబ్బారాయుడు, వైద్య సిబ్బంది

బెజ్జూర్: ర్యాలీ తీస్తున్న వైద్యులు, సిబ్బంది

సీసీసీ నస్పూర్, ఏప్రిల్ 25: దోమల నివారణతోనే మలేరియాను దూరం చేయవచ్చని డీఎంహెచ్‌వో సుబ్బారాయుడు పేర్కొన్నారు. నస్పూర్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించి, పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాఫిలిస్ రకం దోమ కాటుతో మలేరియా, క్యూలెక్స్, మాన్సోనియా దోమ ద్వారా బోధకాలు, మెదడువాపు, ఏడీస్ దోమతో డెంగీ, చికెన్‌గున్యా, దోమతో బోదకాలు వస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ సమత, సబ్ యూనిట్ ఆఫీసర్ నాందేవ్, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్, ఇతర వైద్యాధికారులు రామ్మూర్తి, రమేశ్, వెంకటేశ్వర్లు, సత్తయ్య, సంతోష్‌కుమార్, సునీల్‌కుమార్, వెంకట్, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

**మలేరియా నిర్మూలనకు కృషి చేద్దాం**

కోటపల్లి, ఏప్రిల్ 25 : మలేరియా నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోటపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి సత్యనారాయణ అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా కోటపల్లిలో గురువారం అవగాహన ర్యాలీ తీశారు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ జ్యోతి, హెల్త్ అసిస్టెంట్ పబ్బ సుధాకర్ గౌడ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

**దోమల నివారణతో మలేరియా నియంత్రణ**

మందమర్రి రూరల్, ఏప్రిల్25: మందమర్రి పట్టణంలో దోమల నివారణపై అవగాహన ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో మందమర్రి పీహెచ్‌సీ డాక్టర్ రమేశ్, సీహెచ్‌వో గంగాధర్, స్పందన, పద్మావతి, రాజేశ్వరి, పద్మ, భాగ్యజ్యోతి, స్టాఫ్ నర్స్ రేవతి గౌతమి, కిరవాణి, స్రవంతి మంజుశ్రీ, రాము, లక్ష్మి, ఉమా, జయ, దేవిక, సునీత పాల్గొన్నారు.

**కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో..**

బెజ్జూర్, ఏప్రిల్ 25 : మండల కేంద్రంలోని పీహెచ్‌సీ వైద్యాధికా అవినాశ్ ఆధ్వర్యంలో ప్రధాన రహదారి గుండా ర్యాలీ తీశారు. వైద్య సిబ్బంది మలేరియాతో పాటు డెంగీ, చికెన్‌గున్యా తదితర వ్యాధులు సోకడానికి దోమకాటే కారణమని తెలిపారు. దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో పీహెచ్‌ఎన్ కమల, ఎల్‌టీ దిలీప్‌కుమార్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

**జైనూర్‌లో..**

జైనూర్, ఏప్రిల్ 25 : జైనూర్, ఉషేగాం సర్కారు దవాఖాన వైద్య ఉద్యోగులు ఆయా గ్రామాల్లో ర్యాలీ తీశారు. మలేరియా రాకుండా నివారణ చర్యలపై అవగాహన కల్పించి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో వైద్యాధికారులు జితేందర్ రెడ్డి, రాజు, హీనానబి, మలేరియా శాఖ అధికారి జాదవ్ గణేశ్, హెచ్ఈవోలు, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

**కౌటాల, ఏప్రిల్ 25:** ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని మండలంలోని పీహెచ్‌సీలో గురువారం నిర్వహించారు. పలు గ్రామాల్లో ర్యాలీ తీశారు. కార్యక్రమాల్లో వైద్యాధికారి నవత, సిబ్బంది శైలేందర్, పీహెచ్‌సీ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

కోటపల్లి : ర్యాలీ తీస్తున్న వైద్యులు, సిబ్బంది

జైనూర్: ర్యాలీ తీస్తున్న వైద్యసిబ్బంది

## సింగరేణి

## టీబీజీకేఎస్‌లో చేరిన మహిపాల్‌రెడ్డి

కండువా కప్పుతున్న రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి

శ్రీరాంపూర్, ఏప్రిల్ 25 : శ్రీరాంపూర్ ఏరియా సీనియర్ నాయకుడు గడ్డం మహిపాల్‌రెడ్డి బుధవారం రాత్రి టీబీజీకేఎస్ జనరల్ బాడీ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి సమక్షంలో టీబీజీకేఎస్‌లో చేరారు. టీబీజీకేఎస్ కేంద్ర నాయకుడు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, ఏరియా స్టీరింగ్ కమిటీ సభ్యుడు పెట్టం లక్ష్మణ్ ఆధ్వర్యంలో గడ్డం మహిపాల్‌రెడ్డి టీబీజీకేఎస్‌లో చేరగా రాష్ట్ర అధ్యక్షుడు రాజిరెడ్డి కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఉద్యమంలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాధనకు కృషి చేశానని తెలిపారు. ఐఎన్‌టీయూసీలోకి వెళ్లినప్పటికీ అందులో తనకు తగినంత గుర్తింపు లభించకపోవడంతో తిరిగి టీబీజీకేఎస్‌లో చేరుతున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు బండి రమేశ్, పానగంటి సత్తయ్య, పొగాకు రమేశ్, అన్వేష్‌రెడ్డి పాల్గొన్నారు.

## అలవెన్స్ రికవరీని నిలిపి వేయాలి

శ్రీరాంపూర్, ఏప్రిల్ 25 : శ్రీరాంపూర్ గనుల్లో యాజమాన్యం కొంత మంది కార్మికుల వద్ద నుంచి అండర్ గ్రౌండ్ అలవెన్స్ రికవరీ చేసిందని, వెంటనే నిలిపి వేయాలని కోరుతూ గురువారం జీఎం సంజీవరెడ్డికి గుర్తింపు కార్మిక సంఘం నాయకులు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కే బాజీ సైదాలు, పిట్ కార్యదర్శి రాంచందర్, నాయకులు అఫ్రోజ్ ఖాన్, సందీప్ పాల్గొన్నారు.

# విధులకు హాజరుకాని ఎక్సైజ్ సీఐ

- అందుబాటులో లేకపోవడంతో ఫిర్యాదుదారులకు ఇబ్బందులు

కాగజ్‌నగర్, ఏప్రిల్ 25 : కాగజ్‌నగర్ డివిజన్ ఎక్సైజ్ శాఖ సీఐ శ్యాముల్ జాన్ సక్రమంగా విధులు నిర్వహించడం లేదు. దీంతో వివిధ పనుల నిమిత్తం, బెల్టు, మద్యం దుకాణాలు ఇష్టారాజ్యంగా నిర్వహణపై ఫిర్యాదుల కోసం వచ్చే ప్రజలు వెనుతిరుగుతున్నారు. కార్యాలయంలో అందుబాటులో ఉన్న ఎక్సైజ్ శాఖ ఎస్ఐలు, సిబ్బంది తమకేమి తెలియదని సీఐ అందుబాటులో లేరని సమాధానం చెబుతున్నారు. స్థానికంగా ఉంటున్నా అధికారులకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగిస్తే ఆటంకం కలుగకుండా పనులు జరుగుతాయని ప్రజలు భావిస్తున్నారు. ఈ నెల 24వ తేదీన వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాల వేలంలో సైతం సీఐ అందుబాటులో లేకపోవడం గమనార్హం. సీఐ అందుబాటులో లేకపోవడంతో జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి కిరణ్ జ్యోతి ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనాల వేలం పాట నిర్వహించారు. ఈ విషయమై జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారిని వివరణ కోరగా తరుచు విధులకు గైర్హాజరుపై పలుమార్లు మందలించినట్లు, విధులు సక్రమంగా నిర్వహించకపోవడంతో గైర్హజారు రిపోర్టు ఉన్నతాధికారులకు పంపడం జరిగిందని, వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు.

## రూ.1.12 లక్షల నగదు పట్టివేత

మంచిర్యాల ఏసీసీ, ఏప్రిల్ 25: పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా నిర్వహించిన తనిఖీల్లో ఇద్దరి నుంచి రూ.1.12 లక్షల నగదు పట్టుబడినట్లు పట్టణ ఎస్ఐ ప్రశాంత్ తెలిపారు. జిల్లా కేంద్రంలో గురువారం సాయంత్రంఫ్లై ఓవర్ బ్రిడ్జి దగ్గర వాహనాల తనిఖీ చేస్తుండగా తాండూర్‌కు చెందిన కటకం నరేశ్ వద్ద రూ.61 వేలు, మంచిర్యాలకు చెందిన వొడ్డ ఆదిత్య వద్ద నుంచి రూ.51వేల నగదు పట్టుబడినట్లు పేర్కొన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా నగదును తరలిస్తుండగా తనిఖీ చేసి సీజ్ చేసినట్లు, ఈ మేరకు నగదును తదుపరి చర్యల నిమిత్తం ఎన్నికల అధికారులకు అప్పగించినట్లు ఎస్ఐ వెల్లడించారు.

## రైతులకు ఇబ్బంది కలిగించవద్దు

- అదనపు కలెక్టర్(రెవెన్యూ)సబావత్ మోతీలాల్

దండేపల్లి, ఏప్రిల్ 25 : వరిధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, కేంద్రాల్లో రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని అదనపు కలెక్టర్(రెవెన్యూ)సబావత్ మోతీలాల్ అన్నారు. దండేపల్లి మండల కేంద్రంతో పాటు నెల్కివెంకటాపూర్ గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను సివిల్ సప్లయ్ డీఎం గోపాల్‌తో కలిసి సందర్శించారు. వరిధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుంచి నిబంధనల మేరకు నాణ్యమైన ధాన్యం కొనాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద తాగునీటి వసతి, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలన్నారు. కొనుగోళ్లు వేగవంతం చేయాలని సూచించారు. ధాన్యాన్ని త్వరగా తూకం వేసి మిల్లులకు తరలించాలన్నారు. ఆయన వెంట డీసీవో వాజిద్, డీపీఎం వేణు, మహిపాల్, రెవెన్యూ సిబ్బంది, ఐకేపీ సిబ్బంది, రైతులు, నిర్వాహకులు ఉన్నారు.

నెల్కివెంకటాపూర్‌లో ధాన్యాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

## కోటపల్లిలో జెట్ విమానం చక్కర్లు ..!

కోటపల్లిలో చక్కర్లు కొడుతున్న జెట్ విమానం

కోటపల్లి, ఏప్రిల్ 25 : కోటపల్లి మండలంపై మూడు రోజులుగా జెట్ విమానం చక్కర్లు కొడుతున్నది. అతి తక్కువ ఎత్తులో విమానం తిరుగుతుండడంతో ఒక్కొక్కరు ఒక్కో రకంగా చర్చించుకుంటున్నారు. మహారాష్ట్రలోని చంద్రపూర్ జిల్లా కేంద్రంలోని ఏయిర్‌పోర్ట్ నుంచి ఈ విమానం వస్తున్నట్లు తెలుస్తున్నది. ప్రాణహిత, పెన్‌గంగా నది పరివాహక ప్రాంతాల్లో ఉన్న అరుదైన ఖనిజాల లభ్యత కోసం ఈ సర్వే జరుగుతున్నట్లు సమాచారం. తెలంగాణ–మహారాష్ట్ర సరిహద్దులో మావోయిస్టుల కదలికలపై నిఘా పెడుతున్నట్లు స్థానికంగా చర్చించుకుంటున్నారు.

## ఆవును గాయపర్చిన నిందితుల అరెస్ట్

బెల్లంపల్లిరూరల్, ఏప్రిల్ 25: బెల్లంపల్లి మండలంలోని మాలగురిజాల గ్రామానికి చెందిన చల్లూరి దయాకర్‌కు చెందిన ఆవును గొడ్డలితో నరికి తీవ్రంగా గాయపర్చిన నిందితులను గురువారం అరెస్ట్ చేసినట్లు బెల్లంపల్లిరూరల్ సీఐ అఫ్జలొద్దీన్ తెలిపారు. బెల్లంపల్లి రూరల్ సర్కిల్ కార్యాలయంలో ఆయన ఘటనకు సంబంధించిన వివరాలను తాళ్లగురిజాల ఎస్ఐ జీ నరేశ్‌తో కలిసి వెల్లడించారు. ఆవు కాళ్లు నరకడంపై చల్లూరి దయాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగా అనుమానితులు దుగుట వెంకటస్వామి (మాలగురిజాల), కుమ్మరి కల్యాణ్( దుగినెపల్లి) అదుపులోకి తీసుకొని విచారించారు. ఈ నెల 23 న ఉదయం నిందితులిద్దరూ స్కూటీపై కత్తి, గొడ్డలి తీసుకుని ఆకుదారి చంద్రశేఖర్ అనే వ్యక్తిని బట్వాన్‌పల్లి జీపీ కార్యాలయం వద్ద ఎక్కించుకొని రంగపేట ఉప్పర్ల చెరువు చెరువు వద్దకు వెళ్లారని తెలిపారు. అక్కడ గడ్డి మేస్తున్న ఆవును చెట్ల పొదల్లోకి తీసుకెళ్లి గొడ్డలితో నాలుగు కాళ్లని నరికేశారని తెలిపారు. ఆవుని చెట్ల పొదల్లో వదిలేసి చనిపోయిన తర్వాత రాత్రికి మాంసం తీసి అమ్ముకుందామని వెళ్లారన్నారు. వీరిపై గతంలో కూడా ఇలాంటి నేరాలు పలు పోలీస్‌స్టేషన్లలో నమోదైనట్లు సీఐ తెలిపారు.

## వడదెబ్బ తీవ్రతపై అవగాహన కల్పించాలి

దండేపల్లి, ఏప్రిల్25: గ్రామాల్లో వేసవిలో వడదెబ్బ తీవ్రత, తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు అవగాహన కల్పించాలని డీఎంహెచ్‌వో సుబ్బారాయుడు అన్నారు. దండేపల్లిలోని పీహెచ్‌సీని గురువారం తనిఖీ చేశారు. వడదెబ్బ తగిలిన బాధితులకు వైద్యం అందించడంలో నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి శివ ప్రతాప్, వైద్యాధికారి సతీశ్‌కుమార్, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## ఆయిల్ పామ్ సాగులో జాగ్రత్తలు తీసుకోవాలి

తాండూర్, ఏప్రిల్ 25 : ఎండల దృష్ట్యా ఆయిల్ పామ్ సాగులో జాగ్రత్తలు పాటించాలని రైతులకు బెల్లంపల్లి క్లస్టర్ ఉద్యాన శాఖ అధికారి సీహెచ్ సుప్రజ సూచించారు. మండలంలోని అచ్చలాపూర్‌లో సాగు చేస్తున్న ఆయిల్ పామ్ క్షేత్రాలను గురువారం ఆమె సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు. మరిన్ని వివరాలకు ఉద్యాన శాఖ అధికారి సీహెచ్ సుప్రజ 7997725034, మాట్రిక్ కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్లు (బెల్లంపల్లి, కాసిపేట, తాండూర్ బీ రాము 8919896772), (కన్నెపల్లి, నెన్నెల, భీమిని ఎం తిరుపతి 9959979606), (వేమనపల్లి మధూకర్ 9603757605)ను సంప్రదించాలన్నారు.

**జైపూర్ మండలంలో..**

జైపూర్, ఏప్రిల్ 25: మండలంలోని శెట్‌పల్లి, గంగిపెల్లి, పెగడపల్లి గ్రామాలకు చెందిన రైతులకు ఆయిల్ పామ్ సాగు, రాయితీలపై గురువారం జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమశాఖ అధికారి ఉదయ్‌కుమార్, అధికారులు ఆయిల్‌పామ్ సాగు, పండ్ల తోటల పెంపకంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధికారులు తిరుపతి, మ్యాట్రిక్స్ అధికారి జగదీశ్, జైన్ కంపెనీ డిప్ అధికారి శంకర్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించకుంటే చర్యలు

కాగజ్‌నగర్, ఏప్రిల్ 25: ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ రైతులకు మేలైన ఎరువులు, విత్తనాలు విక్రయించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ రావు సూచించారు. కాగజ్‌నగర్‌లోని పలు ఎరువుల, విత్తనాల దుకాణాలు గురువారం ఆయన తనిఖీ చేశారు. స్టాక్ రికార్డులను పరిశీలించి డీలర్లకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట మండల వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ, సిబ్బంది ఉన్నారు.

## ప్రశాంతంగా ఓపెన్ పరీక్షలు

నస్పూర్, ఏప్రిల్ 25 : జిల్లాలో ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలు గురువారం ప్రశాంతంగా జరిగినట్లు డీఈవో యాదయ్య తెలిపారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో పదవ తరగతి పరీక్షల కోసం 2 కేంద్రాలు, బెల్లంపల్లిలో ఒక కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇంటర్ కోసం జిల్లా కేంద్రంలో 3, బెల్లంపల్లిలో 2 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పదవ తరగతిలో మొత్తం 626 మంది విద్యార్థులకు గాను 525 విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 101 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. ఇంటర్‌లో మొత్తం 1165 మంది విద్యార్థులకు గాను 986 మంది హాజరు కాగా, 179 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. విధులపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇద్దరు ఇన్విజిలేటర్లను విధుల నుంచి తొలగించినట్లు డీఈవో తెలిపారు. పరీక్ష కేంద్రాలను జిల్లా పరిశీలకుడు సత్యనారాయణ సందర్శించారు.

## సమస్యలు పరిష్కరించాలి

తాండూర్, ఏప్రిల్ 25 : అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దాగాం రాజారాం డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ టీచర్లకు వేసవి సెలవులు ఇవ్వాలని కోరారు.

## విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తికి రిమాండ్

హాజీపూర్, ఏప్రిల్ 2 : మండలంలోని గుడిపేట గ్రామానికి చెందిన ఎంబడి వెంకటేశ్ బ్లూకోల్ట్స్ సిబ్బంది విధులకు ఆటంకం కలిగించినందుకు అతనిపై కేసు నమోదు చేసినట్లు హాజీపూర్ ఎస్ఐ గోపతి సురేశ్ కుమార్ తెలిపారు. గుడిపేటకు చెందిన వెంకటేశ్ తాగిన మైకంలో భార్యను చితకబాదడంతో 100 నంబర్‌కు కాల్ చేయగా సమీపంలోని బ్లూకోల్ట్స్ సిబ్బంది అక్కడికి వెళ్లగా వారితో దురుసుగా ప్రవర్తించారని తెలిపారు. బ్లూకోల్ట్స్ సిబ్బంది ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి లక్షెట్టిపేట కోర్టులో హాజరు పర్చగా న్యాయమూర్తి 15 రోజుల రిమాండ్ చేసినట్లు తెలిపారు.

## చెట్టును బైక్ ఢీకొని యువకుడి మృతి

అజయ్ (ఫైల్ )

జైపూర్, ఏప్రిల్ 25: జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని టేకుమట్ల మూల మలుపు వద్ద ప్రధాన రహదారిపై బైక్ చెట్టుకు ఢీకొన్న ప్రమాదంలో సొల్లూరి అజయ్ (22) అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్ఐ శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని మద్దులపల్లికి చెందిన అజయ్ తన బైక్‌పై మద్దులపల్లి నుంచి ఇందారం వెళ్లి వస్తుండగా టేకుమట్ల చెరువుకట్ట మూలమలుపు వద్ద బైక్ అదుపు తప్పి చెట్టుకు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. తండ్రి పోచం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అజయ్ ఇంటర్ వరకు చదువుకుని ప్రైవేట్ వాహన డ్రైవర్‌గా పని చేస్తున్నాడు.

## ఫుట్‌వేర్ దుకాణంలో భారీ అగ్ని ప్రమాదం

వివరాలు తెలుసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు

మంచిర్యాల ఏసీసీ, ఏప్రిల్ 25: మంచిర్యాల జిల్లా కేంద్రంలోని 9 ఎక్స్ ఫుట్‌వేర్ దుకాణంలో గురువారం తెల్లవారు జామున ఒకటిన్నర ప్రాంతంలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. పట్టణంలోని మార్కెట్ ఏరియాలో ఉన్న చెప్పుల దుకాణంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగినట్లు మంచిర్యాల జిల్లా ఫైర్ అధికారి అజయ్ తెలిపారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలు ఆర్పివేశారన్నారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.7 నుంచి 8 లక్షలు ఆస్తి నష్టం వాటిల్లినట్లు వెల్లడించారు. ఈ విషయం తెలుసుకున్న మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, బీఆర్ఎస్ నాయకులు నడిపెల్లి విజిత్‌రావు ప్రమాద వివరాలు తెలుసుకొని షాపు యజమాని బోడుపల్లె సునీల్ ఘూన్సీలను ఓదార్చి, మనోధైర్యాన్ని ఇచ్చారు.

## కుష్టు వ్యాధిగ్రస్తులు తప్పకుండా మందులు వాడాలి

కౌటాల : మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో

కౌటాల, ఏప్రిల్ 25: కుష్టు వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా సూచించిన విధంగా మందులు వాడాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో సుధాకర్ నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో 20 మంది అనుమానితులకు రాష్ట్ర బృందంచే పరీక్షలు చేయించారు. అందులో ఐదుగురికి వ్యాధి సోకినట్లు నిర్ధారించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాధిగ్రస్తులు 6 నెలల పాటు మందులు క్రమం తప్పకుండా వాడాలని వివరించారు. సంబంధిత గ్రామాల్లోని ఆశ కార్యకర్తలు వారి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు నమోదు చేసి సమాచారం అందించాలన్నారు.

**కుష్టు రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం**

బెజ్జూర్, ఏప్రిల్ 25 : కుష్టు రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని హైదరాబాద్ లెప్రా శ్యాంపుల్ సర్వే కమ్ అసిస్మెంట్ బృందం వైద్యాధికారి వెంకటేశ్వర్ చారి అన్నారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా డిప్యూటీ డీఎంహెచ్‌వో సుధాకర్ నాయక్ ఆధ్వర్యంలో గురువారం వారు లెప్రా సొసైటీ అధికారి రాజేందర్‌తో కలిసి కుష్టు వ్యాధిగ్రస్తుల నిర్ధారణపై వైద్య పరీక్షలు చేశారు. గత నెలలో పీహెచ్‌సీ సిబ్బంది 244 మందికిపై (ఎల్‌సీడీసీ) లెప్రా సర్వే నిర్వహించగా అందులో 44 మందిని అనుమానితులుగా గుర్తించారు. దీంతో 44 మంది అనుమానితులపై హైదరాబాద్ బృందం వారు పూర్తి స్థాయి వైద్య పరీక్షలు నిర్వహించి ఐదుగురికి కుష్టు వ్యాధి సోకినట్లు నిర్ధారించారు. కార్యక్రమంలో హైదరాబాద్ బృందం సభ్యులు డాక్టర్ సంపత్, డాక్టర్ శ్యాంలాల్, డాక్టర్ సకలారెడ్డి, పీహెచ్‌సీ వైద్యాధికారి అవినాశ్, తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు పట్టివేత

కన్నెపల్లి, ఏప్రిల్ 25 : మండలంలోని వెంకటాపూర్ గ్రామ శివారులో గురువారం 4 కిలోల నకిలీ పత్తి విత్తనాలను పట్టుకున్నట్లు ఎస్ఐ గంగారాం తెలిపారు. ఏవో విజయ్‌కుమార్‌తో కలిసి వెళ్లి తనిఖీలు చేయగా పున్నపురెడ్డి చంద్రయ్య వద్ద నకిలీ పత్తి విత్తనాలు లభించాయన్నారు. నిందితునిపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ముగిసిన మహంకాళి జాతర

పల్లకీ సేవలో పాల్గొన్న భక్తులు

రెబ్బెన, ఏప్రిల్ 25 : ఇందిరానగర్‌లో కొలువైన కనకదుర్గాదేవి స్వయం భూ మహంకాళి అమ్మవారి జాతర గురువారంతో ముగిసింది. దూర ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు తిరుపతి గౌడ్, ఆలయ ప్రధాన అర్చకుడు దేవర వినోద్ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

## వేణు కుమార్ గౌడ్ వర్ధంతి

రెబ్బెన, ఏప్రిల్ 25 : రెబ్బెనలో తెలంగాణ అమరుడు తాల్లపల్లి వేణు కుమార్ గౌడ్ 12వ వర్ధంతి గురువారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రమేశ్, జడ్పీటీసీ వేముర్ల సంతోష్, కాంగ్రెస్ సీనియర్ నేత, జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, ఎంపీటీసీ మధునయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గం దేవాజీ, తిరుపతి గౌడ్, కిష్టగౌడ్, మాజీ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు బొడ్డు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ సమావేశానికి తరలిన నాయకులు

రెబ్బెన, ఏప్రిల్ 25 : ఆసిఫాబాద్‌లో గురువారం నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశానికి రెబ్బెన మండలం నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తరలి వెళ్లారు. వెళ్లిన వారిలో ఎంపీపీ జుమ్మిడి సౌందర్య, పీఏసీఎస్ చైర్మన్ కార్నాథం సంజీవ్ కుమార్, వైస్ ఎంపీపీ గజ్జల సత్యనారాయణ, పీఏసీఎస్ వైస్ చైర్మన్ రంగు మహేశ్ గౌడ్, ఎంపీటీసీ సంఘం శ్రీనివాస్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వనజ, బీఆర్ఎస్ మండలాధ్యక్షురాలు అన్నపూర్ణ అరుణ, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఉపసర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## మున్సిపల్ కాంట్రాక్టు కార్మిక సంఘం ఎన్నిక

నూతన కార్యవర్గ సభ్యులతో గౌరవ అధ్యక్షుడు హరికృష్ణ

మంచిర్యాలటౌన్, ఏప్రిల్ 25: మంచిర్యాల మున్సిపల్ కాంట్రాక్టు కార్మిక సంఘం నూతన కార్యవర్గాన్ని ఆ సంఘం గౌరవ అధ్యక్షుడు సుదమల్ల హరికృష్ణ ఆధ్వర్యంలో బుధవారం ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా గోగర్ల ఆశయ్య, వర్కింగ్ ప్రసిడెంట్‌గా బూడిద శ్యాంకుమార్, ప్రధాన కార్యదర్శిగా ఆత్మకూరి తిరుపతి, ఉపాధ్యక్షులుగా ఉప్పులేటి రామస్వామి, ఆవుల శ్రీనివాస్, పల్లపు రాజేశ్వరి, వాసాల కుమారస్వామి, ఆవునూరి లింగయ్య, చిప్పకుర్తి రాకేశ్, బూడిద తిరుపతి, ఓరుగంటి దుర్గమ్మ, ఆవునూరి సుధాకర్‌ను ఎన్నుకున్నారు.

## అనారోగ్యంతో వృద్ధుడి ఆత్మహత్య

రామకృష్ణాపూర్, ఏప్రిల్ 25: రామకృష్ణాపూర్‌లోని భగత్‌సింగ్‌నగర్‌కు చెందిన సయ్యద్ చాంద్ (77) వృద్ధుడు గురువారం తెల్లవారు జామున తన ఇంటి వంట గదిలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పట్టణ ఎస్ఐ జీ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం చాంద్ సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి. చాంద్, అతని భార్య షరీఫా బీ మాత్రమే ఇంట్లో ఉంటున్నారు. చాంద్‌కు అనారోగ్య సమస్యలు భరించలేక వంట గదిలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. చాంద్‌కు కుమారుడు, కూతురు ఉన్నారు. భార్య షరీఫాబీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## ఉత్సాహంగా ఫేర్‌వెల్ డే

నస్పూర్ : నృత్యం చేస్తున్న విద్యార్థినులు

హాజీపూర్ : నృత్యం చేస్తున్న విద్యార్థినులు

సీసీసీ నస్పూర్ : సర్టిఫికెట్ అందజేస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్

నస్పూర్, ఏప్రిల్ 25 : మంచిర్యాల పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో వీడ్కోలు వేడుకల్లో విద్యార్థినుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుమతి, వైస్ ప్రిన్సిపాల్ శివలీల, అధ్యాపకులు పాల్గొన్నారు.

**శ్రీహర్ష కళాశాలలో..**

హాజీపూర్, ఏప్రిల్ 25 : 'మీ భవిష్యత్ మీ చేతుల్లోనే ఉంది'ని శ్రీహర్ష కళాశాల కరస్పాడెంట్ పల్లె భూమేశ్ అన్నారు. గురువారం మండలంలోని మంచిర్యాల గార్డెన్‌లో ఏర్పాటు చేసిన డిగ్రీ విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మనోహర్ రెడ్డి, వైస్ ప్రిన్స్‌పాల్ అనితా ఠాకూర్, విద్యార్థినీ విద్యార్థులతో పాటు కళాశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**ఘనంగా గ్రాడ్యుయేషన్ డే**

సీసీసీ నస్పూర్, ఏప్రిల్ 25: సీసీసీ నస్పూర్‌లోని మదర్స్ ప్రైడ్ పాఠశాల గ్రాడ్యుయేషన్ డే వేడుకలను గురువారం పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాలులో నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన చిన్నారులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యాతిథిగా నస్పూర్ తహసీల్దార్ శ్రీనివాస్ హాజరయ్యారు. ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి, కరస్పాండెంట్ రేగళ్ల ఉపేందర్, డైరెక్టర్ విష్ణు, రాజేందర్, ఇన్‌చార్జి స్వదీప్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.